



www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 20 | నవంబర్ | 2026 | పేజీలు: 08




# మారాచి మాయాజాలం!



## మారాచి మాయ.. పంచాయతీ హడావుడి!

## మారాచి అనుమతుల గుట్టు రట్టు!.. విలీనం తర్వాత పాత పంచాయతీ పేరుతో అనుమతులా?

## నిషేధిత భూమిపై నిర్మాణ అనుమతుల కలకలం?.. తెల్లాపూర్ పురపాలక సంఘంలో విలీనమైన గ్రామ పంచాయతీ అయినా పాత రికార్డులతో అనుమతుల జారీ జరిగిందా?

## పంచాయతీ కార్యదర్శి విజయ్‌పై అనేక సందేహాలు.. భూ భారతి రికార్డుల్లో ప్రాహిబిటెడ్

## పంచాయతీ అనుమతుల వెనుక అసలు కథ ఏమిటి?

## జిల్లా కలెక్టర్ విచారణ జరిపితే వెలుగులోకి రానున్న కీలక వాస్తవాలు!

పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి : విలీనమైన పంచాయతీ.. కొనసాగిన పాత అధికారమా? ప్రభుత్వ వ్యవస్థలో మార్పులు జరిగినా కొందరి కార్యాలయాల్లో పాత పద్ధతులే కొనసాగుతున్నాయా? గ్రామపంచాయతీ వ్యవస్థ పురపాలక సంఘంలో విలీనమైన తర్వాత కూడా పాత గ్రామపంచాయతీ పేరుతో నిర్మాణ అనుమతులు జారీ ..మిగతా 2లో

---

### ఇథనాల్ పరిశ్రమ

# వద్దే వద్దు

తెలంగాణ మట్టిమనిషి పాండురంగారావు



మిర్యాలగూడ/ దామరచర్ల, అక్షిత ప్రతినిధి : మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ దామరచర్ల మండలం వీర్లపాలెం ముదిమాణిక్యం శివారుల్లో నిర్మించే ఇథనాల్ పరిశ్రమను మానుకోవాలని తెలంగాణ మట్టిమనుషులు వేనేపల్లి పాండురంగరావు ..మిగతా 2లో

---



# అర్హులందరికీ ఆసరా!

## సంక్షేమానికి పెద్దపీట

## దూర దృష్టితో నీటి సంరక్షణ

## మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను సరిదిద్ది నీటి వనరులను వినియోగించుకుంటాం

## రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట, అక్షిత బ్యూరో : అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు అందజేస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో హుజూర్ నగర్ నియోజక వర్గ పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లు, ముఖ్య మంత్రి సహాయనిధి ..మిగతా 2లో

---

### ఇందిరమ్మ సేవలు

# చిరస్మరణీయం!

## ఇందిరమ్మ ఆశయాలే స్ఫూర్తి!

## ఘనంగా ఇందిరా గాంధీ 109 జయంతి వేడుకలు



అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత, ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన ..మిగతా 2లో

## ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం!

**మొదటి పేజీ తరువాయి...**

కేక్ కటింగ్ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను, పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన చారిత్రాత్మక నిర్ణయాలను, దేశ సమగ్రత మరియు సమైక్యత కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆమె ధైర్యసాహసాలు, నాయకత్వ పటిమ, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఎల్లప్పుడూ ఆదర్శమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ ,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు కురిమిల శీను, పొన్నగంటి శీను, కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ భువన సుందర్,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ పరిశ్రమ వద్దే వద్దు



**మొదటి పేజీ తరువాయి...**

కువ్వకుల హరీష్ కోరారు. పత్రికలకు పంపిన ప్రెస్ నోట్ లో వారు పేర్కొంటు తాగటానికే నీళ్లు దొరకవేమో అనే సంక్షోభంలో లక్షల లీటర్ల నీళ్లు, దీనికి కేటాయించడం క్షమార్హం కాని నేరమన్నారు. పశువులకు జంతువులకు పక్షులకు మేత కావాల్సిన సొప్ప, గడ్డి ఇలా మండించడం నోటికాడి కూడును లాక్కోవడన్నారు. ఇప్పటికే దామరచర్ల కృష్ణ పట్టి పల్నాడు ఎండలకు ఉష్ణోగ్రతలకు దేశంలోనే రెంటచితల పేరు నమోదు అయ్యిందన్నారు. దీనికి తోడు అటు సిమెంట్ పరిశ్రమలు ఇటు ధర్మల్ విద్యుత్ కేంద్రంతో పూర్తిగా కలుషితం అయ్యిందన్నారు. ఇక్కడ నల్లమల అడవి అంచు చెట్లు పక్షులు జంతువులు ముఖ్యంగా కుందేళ్లు, జింకలు తిరుగుతుండేవి వీటన్నిటిని నాశనం చేసుకుని మనం బావుకునేది ఏముందని ప్రశ్నించారు. నిజంగా ఇథనాల్ పరిశ్రమ మంచిది అనుకుంటే నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు వెళ్లి చూడాలన్నారు. అక్కడ ఏం జరుగుతుందో? ఎందుకు మనము వ్యతిరేకించాలో తెలుస్తుందన్నారు. ఇథనాల్ పరిశ్రమలకు వ్యతిరేకంగా తెలంగాణలో బలమైన ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. పర్యావరణ పోరాటాల పలితంగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కొన్ని సంస్కరణలు అమలు చేసారన్నారు. అందులో ఒకటి పర్యావరణ ప్రభావాల నివేదిక ఒకటన్నారు. ఇప్పటి వరకు ఒక్క నివేదిక కూడా సరైంది ఏ కంపెనీ ఇవ్వలేదన్నారు. అన్ని అబద్దాలు తప్పులు అభూతకల్పనలు ఇథనాల్ పరిశ్రమ గురించి పుట్టెడు అబద్ధాలున్నాయన్నారు. ప్రజలు ప్రజా సంఘాలు, రాజకీయపార్టీలు బుద్ధి జీవులు దీన్ని ఎదురుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజాస్వామికంగా వ్యవహరిశీచాలన్నారు. పోలీసులు రాజ్యాంగ బద్ధంగా చట్టాన్ని అమలు చేయాలన్నారు. పాలకులు ఏది చెబితే అది చేయకండన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసు కోకండన్నారు. ప్రజల మీద ప్రతాపం చూపకండన్నారు.

# "మారాచి" మాయాజాలం!



**మొదటి పేజీ తరువాయి...**

చేసే అధికారం ఎవరికి ఉంది? పరిపాలనా వ్యవస్థ మారిన తర్వాత పాత ముద్రలు, పాత రికార్డులు, పాత తేదీలతో అనుమతులు జారీ అయ్యాయనే ఆరోపణలు నిజమేనా?

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండల పరిధిలోని పాటి గ్రామ పంచాయతీకి సంబంధించిన నిర్మాణ అనుమతుల పత్రాలు, భూ భారతి రికార్డులు, గ్రామ పహాణీ వివరాలు పరిశీలిస్తే అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

గ్రామపంచాయతీ తెల్లాపూర్ పురపాలక సంఘంలో విలీనమైన తర్వాత కూడా పాత గ్రామపంచాయతీ పేరుతో, గత తేదీలను నమోదు చేస్తూ అనుమతులు జారీ చేశారనే అంశం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఇది నిజమైతే.. విలీనం తర్వాత పాత గ్రామ పంచాయతీ అధికార పరిధి ఏమిటి? ఆ సమయంలో కార్యదర్శికి అనుమతులు జారీ చేసే అధికారం ఉందా? ఏ ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా అనుమతులు ఇచ్చారు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

**విలీనం తర్వాత కూడా పాత ముద్రలతోనేనా?**

ఒక గ్రామపంచాయతీ పురపాలక సంఘంలో విలీనమైనప్పుడు పరిపాలనా వ్యవస్థలో మార్పులు చోటుచేసుకుంటాయి. సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పాత గ్రామపంచాయతీ అధికార పరిధి, విధులు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది బాధ్యతలు తదుపరి పురపాలక వ్యవస్థకు బదిలీ అవుతాయి. అలాంటి సమయంలో పాత గ్రామపంచాయతీ పేరుతో నిర్మాణ అనుమతులు జారీ చేయడానికి చట్టబద్ధమైన అధికారం ఉందా లేదా అన్నది అత్యంత కీలకం. ఇక్కడే అప్పటి పంచాయతీ కార్యదర్శి విజయ్ వ్యవహారంపై ప్రశ్నలు మొదలవుతున్నాయి. విలీనం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా పాత గ్రామపంచాయతీ పేరుతో అనుమతి పత్రాలు సిద్ధం చేశారా? వాటిపై గత తేదీలు నమోదు చేశారా? నిజంగా అనుమతులు జారీ చేసిన తేదీలు ఏమిటి? పత్రాల్లో చూపించిన తేదీలే అసలు జారీ తేదీలుగా పరిగణించాలా? అయితే ఈ ఆరోపణను నిర్ధారించాలంటే విలీన ఉత్తర్వు అమల్లోకి వచ్చిన తేదీ, అనుమతి పత్రాల అసలు జారీ రిజిస్టర్, డిస్పాచ్ రిజిస్టర్, దరఖాస్తు స్వీకరణ వివరాలు, కార్యాలయ రికార్డులు సరిపోల్చాల్సి ఉంది.

**31 ఆగస్టు 2024.. అనుమతి పత్రంలో కనిపిస్తున్న తేదీ!**

మొదటి భవన నిర్మాణ అనుమతి పత్రాన్ని పరిశీలిస్తే 30 ఆగస్టు 2024న దరఖాస్తు స్వీకరించినట్లు, 31 ఆగస్టు 2024 తేదీతో అనుమతి జారీ చేసినట్లు కనిపిస్తోంది. పత్రంలో గ్రామపంచాయతీ పేరు, దరఖాస్తుదారుడి వివరాలు, సర్వే నంబర్, ప్లాట్ నంబర్ వంటి వివరాలు ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శి సంతకం, కార్యాలయ ముద్ర కూడా కనిపిస్తున్నాయి. రెండో అనుమతి పత్రంలోనూ పాత గ్రామపంచాయతీ పేరుతో వివరాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ ప్రధానంగా తేలాల్సిన అంశం ఏమిటంటే.. ఈ అనుమతి పత్రాలు నిజంగా ఎప్పుడు తయారయ్యాయి? ఎప్పుడు జారీ అయ్యాయి? వాటిలో పేర్కొన్న తేదీలకు సంబంధించి కార్యాలయ రికార్డులు ఏమి చెబుతున్నాయి? విలీన ఉత్తర్వు అమల్లోకి వచ్చిన తేదీకి, అనుమతుల అసలు జారీ తేదీలకు మధ్య ఉన్న సంబంధాన్ని జిల్లా అధికారులు పరిశీలిస్తే ఈ వ్యవహారంలోని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

మరోవైపు భూ భారతి రికార్డుల్లో నిషేధిత స్థితి!లి అనుమతుల వ్యవహారంలో మరో సంచలనాత్మక కోణం కూడా ఉంది. భూ భారతి పోర్టల్‌లో పాటి గ్రామానికి సంబంధించిన సర్వే నంబర్, ఖాతా నంబర్ ,వివరాలు పరిశీలిస్తే 1.1700 ఎకరాల భూమి నమోదై ఉంది. ఈ వివరాలన్నింటికంటే ముఖ్యమైనది లావాదేవీ స్థితి. సంబంధిత సర్వే నంబర్ లేదా ఉపవిభాగం 'ప్రొహిబిటెడ్ ఫర్ ట్రాన్సాక్షన్'గా గుర్తించబడినట్లు పోర్టల్ స్పష్టంగా చూపిస్తోంది. ఇది సాధారణ విషయం కాదు.

ఒకవైపు భూమికి సంబంధించి నిషేధిత లావాదేవీ స్థితి కనిపిస్తుంటే, మరోవైపు అదే సర్వే నంబర్‌కు సంబంధించిన నిర్మాణ అనుమతి పత్రాలు బయటకు రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అసలు ఈ భూమి నిషేధిత జాబితాలో ఎప్పటి నుంచి ఉంది? ఏ కారణంతో చేర్చారు? 2024లో అనుమతులు ఇచ్చే సమయంలో కూడా ఇదే స్థితి కొనసాగిందా? భూమి యజమాని లేదా దరఖాస్తుదారులు అవసరమైన ఇతర అనుమతులు పొందారా? ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులే సమాధానం చెప్పాలి.

**రెండు వ్యవస్థల మధ్య చిక్కుకున్న పరిపాలనా బాధ్యత!**

గ్రామపంచాయతీ నుంచి పురపాలక సంఘానికి విలీనం జరిగితే, ఆ తర్వాత పాత కార్యాలయం తరఫున జరిగే ప్రతి పరిపాలనా చర్యకు స్పష్టమైన చట్టబద్ధ ఆధారం ఉండాలి. అధికార పరిధి బదిలీ అయిన తర్వాత పాత కార్యదర్శి ఏ విధమైన విధులు నిర్వహించాలి? ఏ ఫైళ్లను కొత్త పురపాలక సంఘానికి అప్పగించాలి? పెండింగ్‌లో ఉన్న నిర్మాణ అనుమతుల దరఖాస్తులను ఎవరు పరిష్కరించాలి? పాత తేదీలతో అనుమతులు జారీ చేసే అవకాశం ఉందా?

**ఈ విషయాలపై ప్రభుత్వ ఉత్తర్వులు, విలీన ప్రక్రియ రికార్డులు స్పష్టత ఇవ్వాలి**

అధికార వ్యవస్థ మారిన తర్వాత కూడా పాత గ్రామపంచాయతీ పేరుతో అనుమతులు జారీ అయ్యాయని తేలితే, వాటికి ఆమోదం తెలిపిన అధికారులు ఎవరు? అనుమతులపై సంతకం చేసిన అధికారి అధికార పరిధి ఏమిటి? అనే అంశాలపై సమగ్ర విచారణ అవసరం. ఒకవేళ అప్పటి కార్యదర్శికి ప్రత్యేక ఆదేశాల మేరకు కొన్ని విధులు కొనసాగించే అధికారం ఇచ్చి ఉంటే, ఆ ఉత్తర్వులను కూడా ప్రజల ముందుకు తీసుకురావాలి. ప్రభుత్వ పరిపాలనలో అధికారాలు వ్యక్తిగత ఇష్టానుసారం మారవు. వాటికి చట్టబద్ధమైన ఉత్తర్వులు, విధివిధానాలు తప్పనిసరి.

**కార్యదర్శి విజయ్ పాత్రపై విచారణ అవసరం!**

ఈ వ్యవహారంలో ప్రధానంగా చర్చకు వస్తున్న పేరు అప్పటి పంచాయతీ కార్యదర్శి విజయ్. అనుమతి పత్రాలపై ఆయన సంతకం, కార్యాలయ ముద్ర కనిపిస్తున్నాయి. ఆయనకు అప్పట్లో ఉన్న అధికార పరిధి, విధులు, అనుమతుల జారీకి సంబంధించిన ఫైళ్లు, తేదీలను పరిశీలించిన తర్వాతే బాధ్యత నిర్ణయించాలి. అయినప్పటికీ ప్రజలకు సమాధానం కావాల్సిన ప్రశ్నలు ఎన్నో ఉన్నాయి. ఈ ప్రశ్నలకు అప్పటి కార్యదర్శి విజయ్‌తో పాటు సంబంధిత ఉన్నతాధికారులు వివరణ ఇవ్వాలి.



**మొదటి పేజీ తరువాయి...**

(సిఎంఆర్ఎఫ్) చెక్కులు,కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ది దారులకు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చేయూత పింఛన్ల పథకం క్రింద అర్హులైన వృద్దులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు, ఒంటరి మహిళలకు, బీడి కార్మికులకు, హెచ్ఐవి, పైలేరియా, డయాలసిస్ మొదలగు వారికి నెలకు రూ. 2016 ల చొప్పున, వికలాంగులకు నెలకు రూ.4016 ల చొప్పున హుజూర్

# అర్హులందరికీ ఆసరా!

నగర్ నియోజక వర్గంలో మొత్తం 43,113 మంది లబ్దిదారులకు నెల ఒక్కంటికి రూ.11 కోట్ల 13 లక్షల చొప్పున ప్రతి ఆర్థిక సంవత్సరములో రూ. 133 కోట్ల 56 లక్షల చెల్లించడం జరుగుతుందన్నారు.సూర్యాపేట జిల్లాకు పాత పింఛన్లు 1,41,256 లబ్దిదారులకు నెలకు రూ.35 కోట్ల 74 లక్షలు,క్రొత్త పింఛన్లు 18,573 లబ్దిదారులకు నెలకు రూ.4 కోట్ల 49 లక్షలు చెల్లించడం జరుగుతుందన్నారు. సూర్యాపేట జిల్లాకు మొత్తం పింఛన్లు 1,59,829 లబ్దిదారులకు నెల ఒక్కంటికి రూ.40 కోట్ల 23 లక్షల చొప్పున ప్రతి ఆర్థిక సంవత్సరములో రూ.482 కోట్ల 76 లక్షలు చెల్లించడం ద్వారా వారికి జీవనాధారము కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వము సహాయ సహకారాలు అందిస్తున్నదని మంత్రి అన్నారు. హుజూర్నగర్ నియోజక వర్గంలోని 7 మండలాలకు చెందిన లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి,సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఒకరిని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పరిధిలోకి తెస్తున్నామని, ఈ పథకంలో భాగంగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన కుటుంబంలోని ఎంపిక చేసుకున్న లబ్ధిదారునికి జీవిత బీమా అందిస్తున్నామని ఈ కుటుంబ జీవిత బీమా పథకంలో లబ్ధిదారులు ఒక్క పైసా చెల్లించకుండా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఈ పథకంలో భాగంగా బీమా చేయబడిన వ్యక్తి మరణించినచో 5 లక్షల రూపాయల అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ జిల్లాలో అమలవుతున్న ఆసరా పెన్షన్లు, షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల వివరాలను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు,జిల్లా ఎస్పీ నరసింహ,దివ్యాంగుల కమిషన్ చైర్మన్ ముత్తి వీరయ్య, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్



రాధిక అరుణ్ దేశ్ముఖ్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ వంగవీటి రామారావు,డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, మహిళా సమక్ష సభ్యులు,ఆశా కార్యకర్తలు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి లక్ష్యాలను ఎంచుకోవాలి

**తాత్కాలిక అవసరాలకు బాల్యాన్ని బలి చేయొద్దు**

**వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్**



వరంగల్: అక్షిత బ్యూరో: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని వరంగల్ మండల తహసిల్దార్ శ్రీకాంత్ అన్నారు. నగరంలోని దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ, ఎఫ్ ఎం ఎం, ( వాలంటరీ అసోసియేషన్స్ యాక్షన్ ఫర్ చైల్డ్ రైట్స్) సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి డాక్టర్ పాలడుగుల సురేందర్ అధ్యక్షతన బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని తహసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే లక్ష్యాలను ఎంచుకొని మార్గాలను సుగుమం చేసుకోవాలని తాత్కాలిక అవసరాల కోసం జీవితాలను ఫణంగా పెట్టవద్దని అన్నారు. బాల కార్మిక, బాల్య వివాహాలు, (పోక్సో 2012 వంటి చట్టాలు)బాండెడ్ లేబర్ అసమానతలు లేకుండా చదువుకునే వయసులో జాగ్రత్త పడాలని సోషల్ మీడియా పట్ల అవసరంలేని లింకులను ఓపెన్ చేయకుండా అవసరం మేరకే ఉపయోగించుకొని తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని భవిష్యత్తు చెక్కదిద్దుకునేందుకు దుర్వ్యసనాలకు లోను కావద్దని అన్నారు.

వరంగల్ ఇంతేజార్‌గంజ్ సబ్ ఇన్స్పెక్టర్ రోహిత్ మాట్లాడుతూ చట్టంలో అనేక మార్పులు వచ్చాయని తెలిసి తెలియని వయసులో ఇబ్బందులు ఎదురైతే చట్టం దృష్టికి తీసుకువచ్చేందుకు 112, 1098 షీ టీం, భరోసా, చైల్డ్ హెల్ప్ లైన్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్, లేబర్ డిపార్ట్మెంట్, అనేక స్వచ్ఛంద సంస్థలు బాలల రక్షణ కోసం కృషి చేస్తున్నాయని బాల్యంలో వివాహం చేసుకుంటే భవిష్యత్తు చాలా ఇబ్బందికరంగా మారుతుందని సమస్యలు తలెత్తితే చట్టం దృష్టికి తీసుకురావాలని తద్వారా న్యాయం పొందవచ్చునని అన్నారు.

నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బుర్ర అశోక్ గౌడ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఎర్ర శ్రీకాంత్ లు మాట్లాడుతూ బాలల హక్కుల కోసం వారి బంగారు భవిష్యత్తు అవమానాలకు, అసమానతలకు గురైనప్పుడు వారిని రక్షించేందుకు బాలల హక్కుల వ్యవస్థలుగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారిని రక్షించి కేర్ అండ్ ప్రొడక్షన్ ఇచ్చేందుకు సమస్య తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా ప్రభుత్వాల సహకారంతో వారిని ఆదుకొని న్యాయం చేసేందుకు ప్రయత్నాలు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవన్ కుమార్ సామాజిక మాధ్యమాల పట్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలకు విజయం సాధించిన విద్యార్థులకు మనస్విని,10 నందిని 8, సందీప్ 7 లకు బహుమతులు ముఖ్య అతిథుల చేత అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కన్నెబోయిన నిశాంత్ యాదవ్,ఏకాంబరం, ప్రభాకర్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చదవడం లేదని చిన్నారిపై ఉపాధ్యాయుడి దాష్టీకం!

**బెత్తంతో విచక్షణారహితంగా దాడి.**

**బాలుడి ఒళ్లంతా వాతలు ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని**

**బాలుడి తండ్రి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు**



నాగర్‌కర్నూల్, అక్షిత ప్రతినిధి: చదవడం లేదనే కారణంతో రెండో తరగతి చదువుతున్న ఓ చిన్నారిపై ఉపాధ్యాయుడు విచక్షణారహితంగా బెత్తంతో దాడి చేసిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలో కలకలం రేపింది. విద్యాబుద్ధులు నేర్పించి చిన్నారులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన ఉపాధ్యాయుడే కర్కశంగా వ్యవహరించడంపై తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన పవన్‌కుమార్ అనే రెండో తరగతి విద్యార్థిని ఉపాధ్యాయుడు సతీశ్ చదవడం లేదనే కారణంతో బెత్తంతో తీవ్రంగా కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో బాలుడి శరీరంపై వాతలు పడటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువే చిన్నారులపై చేయి చేసుకుంటే ఎలా? విద్యార్థులను భయపెట్టి చదివించడం విద్యాబోధన అవుతుందా? అనే ప్రశ్నలు ఈ ఘటనతో తలెత్తుతున్నాయి. చిన్నారుల పట్ల ప్రేమతో, ఓర్పుతో వ్యవహరించాల్సిన ఉపాధ్యాయులు ఇలా దాడులకు పాల్పడటం ఆందోళనకరం.

ఈ ఘటనపై విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుడైన ఉపాధ్యాయుడిపై తగిన కఠిన చర్యలు తీసుకోవాలని బాలుడి తండ్రి కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# నేడు అజిలాపూర్ గ్రామంలో చేయూత పెన్షన్ మంజూరు

**గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్**



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: నేడు వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు అందజేస్తున్నట్లు అజిలాపూర్ గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని పెన్షన్ మంజూరైన ప్రతి ఒక్కరూ శుక్రవారం ఉదయం 9 గంటలకు గ్రామపంచాయతీ దగ్గరికి చేరుకోవాలని సూచించారు.

1. చేయూత పెన్షన్ మంజూరీ పత్రాల పంపిణీ
2. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం

ప్రారంభోత్సవం కావున, గ్రామ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ స్థాయి ఉద్యోగులు, అర్హులైన లబ్ధిదారులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ని కలిసిన నాయకులు



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన మాడుగుల వెల్దండ మండలాల బీసీ ఎస్సీ సంఘం నాయకులు మరియు సర్పంచులు గురువారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగం నాగేష్ గౌడ్, పాలకూర రాజు గౌడ్, అజిలాపూర్ సిద్ధగొని రమేష్ గౌడ్, డొంకి శ్రీను, నాగిళ్ల మహేష్, చింతపల్లి బాలరాజ్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు. బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు మరియు ప్రజాప్రతినిధుల ఐక్యతతో మర్యాదపూర్వక సమావేశం జరిగింది.

## పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**గ్రామ సర్పంచ్ పిట్టల చంద్రకళ శ్రీరాములు**



నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం,లింగసానిపల్లి గ్రామం గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు గొర్రెల ఆరోగ్య పరిరక్షణ ఎంతో కీలకమని, వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరమని పశువైద్య సిబ్బంది సూచించారు. ఈ నేపథ్యంలో గురువారం లింగసానిపల్లి గ్రామంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు, టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.వెటర్నరీ డాక్టర్ ప్రణతి ఆధ్వర్యంలో ఆమె సిబ్బంది గ్రామానికి చేరుకుని గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించడంతో పాటు అవసరమైన టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. గొర్రెలలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, సకాలంలో వైద్య చికిత్స అందించడం ద్వారా గొర్రెల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్టల చంద్రకళ శ్రీరాములు, ఉప సర్పంచ్ చంచటి సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి ప్రసన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న తేదీన అచ్చంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన



నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి: ఈనెల 26న మధ్యాహ్నం 3:00లకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ,ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి దర్శనం, అనంతరం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సాయంత్రం 4:00లకు అచ్చంపేట పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు.

## రాచమల్ల భద్రయ్యకు సిపిఎం నాయకుల నివాళులు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం మాజీ జిల్లా నాయకులు రాచమల్ల భద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా, సిపిఎం నాయకులు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బోయిన ఆనంద్, మాజీ ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ భద్రయ్య మృతి గ్రామానికి, నాయి బ్రాహ్మణ సంఘానికి తీరని లోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కానాయపల్లి క్రీడాకారులకు వాలీబాల్ కిట్టు పంపిణీ



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ యువకులకు మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనివాసులు మనవడు విశ్వ దేవజ్ఞ జన్మదినాన్ని పురస్కరించుకొని వాలీబాల్ కిట్టు, గ్రౌండ్ పోకస్ లైట్స్ ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వడ్డే శ్రీనివాసులు మాట్లాడుతూ యువకులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. క్రీడల్లో రాణించి గ్రామానికి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై ఆసక్తిని పెంచుకుంటే చెడు వ్యసనాలు దూరం అవుతాయని పిలుపునిచ్చారు. తల్లితండ్రులను ప్రేమించాలి,గురువులను గౌరవించాలని అప్పుడే మనం దేనిలోనైనా రానిస్తామని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమి చెందిన వారు గెలుపు దిశగా అడుగులు వెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భర్త సాయిలు, బిఆరెస్ గ్రామ అధ్యక్షులు హోటల్ రాజు, సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, ధనుష్, డీకే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రయ్య కుటుంబానికి సర్పంచ్ గోపాల్ రెడ్డి ఆర్థిక సాయం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామానికి చెందిన రాచమల్ల భద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. భద్రయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యాదవ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

## గిద్దెపెరుమాండ్ల ఆలయంలో భక్తిశ్రద్ధలతో

# శ్రీ మహా చండీయాగం

### గోమాత నవరాత్రి ఉత్సవాల్లో ఆధ్యాత్మిక వైభవం

### వేదమంత్రోచ్ఛారణలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** భారతీయ సంస్కృతికి మూలాధారం.. సనాతన ధర్మ సంప్రదాయాలకు జీవనాధారం.. సమస్త దేవతల స్వరూపంగా, సకల జీవకోటికి మాతృమూర్తిగా ఆరాధించబడే గోమాత వైభవం కరీంనగర్‌లో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గోమాత పరిరక్షణే ధర్మ పరిరక్షణ అనే మహోన్నత సందేశంతో నగరంలోని శ్రీ గిద్దెపెరుమాండ్ల దేవస్థానంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు భక్తిభావంతో, వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో “శ్రీ మహా చండీయాగం” అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రాల ఘోష, యజ్ఞాగ్ని జ్వాలలు, పూజా కార్యక్రమాల నడుమ ఆలయ వాతావరణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల వేదమంత్రోచ్ఛారణలతో మార్మోగగా, భక్తుల హృదయాలు దైవచింతనలో లీనమయ్యాయి.శ్రీ మహా చండీయాగం అనేది దుష్టశక్తుల నిర్మూలనకు, ధర్మ స్థాపనకు, లోకకల్యాణానికి, సకల జనుల శాంతి సౌభాగ్యాలకు అమ్మవారిని ప్రార్థించే మహత్తర ఆధ్యాత్మిక క్రతువుగా భక్తులు విశ్వసిస్తారు. జగన్మాత చండీదేవి శక్తి స్వరూపాన్ని స్మరిస్తూ నిర్వహించిన యాగం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది. ప్రతి మంత్రోచ్ఛారణలో దైవశక్తిని స్మరిస్తూ, ప్రతి ఆహుతిలో లోకక్షేమాన్ని ఆకాంక్షిస్తూ పూజలు కొనసాగాయి.గోమాతను కేవలం పశువుగా కాకుండా సమస్త దేవతలకు నిలయంగా, ప్రకృతి ధర్మానికి ప్రతీకగా భావించే భారతీయ సంస్కృతిలో గోసేవకు విశిష్ట స్థానం ఉంది. గోమాతను ఆరాధించడం, పరిరక్షించడం, జీవకారుణ్యాన్ని పెంపొందించడం ద్వారా ధర్మబద్ధమైన జీవన విధానాన్ని ఆచరణలో పెట్టాలనే సందేశాన్ని ఈ నవరాత్రి ఉత్సవాలు చాటుతున్నాయి. భక్తి, సేవ, ధర్మం, మానవత్వం కలిసినప్పుడే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయని ఈ వేడుకలు గుర్తు చేస్తున్నాయి.ఆలయంలో కొనసాగుతున్న గౌ నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తూ, సనాతన సంప్రదాయాల పట్ల మరింత భక్తిని పెంపొందిస్తున్నాయి. శ్రీ మహా చండీయాగం ద్వారా అమ్మవారి కృపాకటాక్షాలు సమస్త ప్రజానీకంపై ప్రసరించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.దైవచింతనతో సాగిన శ్రీ మహా చండీయాగం.. గోమాత మహిమను చాటిన గౌ నవరాత్రి ఉత్సవాలు.. కరీంనగర్‌లో భక్తి, ధర్మం, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో నమో మిషన్ వందే గోమాతరం టీం సభ్యులు దీపక్ పటేల్, రాజ్ ప్రభాకర్, సిపెల్లి మంజునాథ్, శశి, .మురళి, సంతోస్ , కలర్ సత్తన్న, తదితరులు పాల్గొన్నారు.. రేపు సాయంత్రం గోమాత సమేత పాదయాత్ర ఉంటుందని నమో మిషన్ వందే గోమాతరం వ్యవస్థాపకుడు సీపెల్లి మాథ్వీరాజ్ ఆచార్య తెలిపారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తితో మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపాలి

### జనసేన మహిళ నాయకురాలు డాక్టర్ కృష్ణ ప్రియ



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యం, తెగువ, పోరాట పటిమ ప్రతి మహిళకు ఆదర్శంగా నిలవాలని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ సామాజిక, రాజకీయ, సేవ రంగాల్లో తమదైన ముద్ర వేయాలని జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు బండారి కృష్ణ ప్రియ పిలుపు నిచ్చారు .వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకుని కరీంనగర్‌లోని బొమ్మకల్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకుల సమావేశం నిర్వహించారు . వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి నివాళులర్పించి, ఆమె వీరోచిత పోరాటం, దేశభక్తి, ధైర్యసాహసాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల ఎదుట తలవంచకుండా స్వాతంత్ర్య పోరాటంలో ధైర్యంగా నిలిచిన ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం మహిళా శక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంపొందించుకుని, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.మహిళల్లో నాయకత్వ లక్షణాలు, రాజకీయ చైతన్యం, సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు, మహిళలకు సముచిత గౌరవం, అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పలువురు మహిళలు పార్టీలో చేరడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఝాన్సీ లక్ష్మీబాయి చూపిన పోరాట మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని మహిళలు తమ హక్కుల సాధన కోసం, సమాజ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

### దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆమె చేసిన సేవలు మరువలేనివి



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఇందిరాగాంధీ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం నాయకులు మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యత కోసం ఆమె చేసిన త్యాగాలు, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు.

‘గరీబీ హటావో’ నినాదంతో పేదల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, బ్యాంకుల జాతీయీకరణ ద్వారా సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్టను ఇనుమడింపజేశారని అన్నారు.

ఇందిరాగాంధీ చూపిన ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొంటూ, యువత ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఆకునూరి బాలరాజు, బోప్ప దేవయ్య, కౌన్సిలర్ ఆడపు చంద్రకళ, వెంగల లీల, చందన, వెంగళ లక్ష్మీనరసు తదితర కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఆలోచనా శక్తి, వ్యక్తిత్వ వికాసం పెరుగుతుంది

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర మంచి పుస్తకాలను కూడా చదివే అలవాటు పెంపొందించుకోవాలని, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఆలోచనా శక్తి, వ్యక్తిత్వ వికాసం పెరుగుతాయని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డితో కలిసి సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి పూజించారు.

అనంతరం అక్కడ హాజరైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ఏడాది జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ఇతివృత్తం 'ఫైండ్ యువర్ జాయ్' అని, పుస్తక పఠనం ద్వారా మనకు ఆనందాన్ని, స్ఫూర్తిని ఇచ్చే అంశాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు పాఠశాలల్లో చదివే పాఠ్యపుస్తకాలతో పాటు అదనంగా ఏమైనా పుస్తకాలు చదువుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రోజూ కనీసం 10 నుంచి 20 పేజీలైనా ఇతర పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలని కోరారు.

ఒక మంచి పుస్తకాన్ని రచించడానికి రచయితలు ఎన్నో సంవత్సరాల సమయాన్ని వెచ్చిస్తారని, తమ జీవిత అనుభవాలు, దశాబ్దాలుగా సంపాదించిన జ్ఞానాన్ని పుస్తకాల రూపంలో అందిస్తారని వివరించారు. విద్యార్థులు తమ జీవితంలో ప్రత్యక్షంగా అనుభవించడానికి ఎన్నో సంవత్సరాలు పట్టే విషయాలను ఒక పుస్తకం చదవడం ద్వారా తక్కువ సమయంలోనే తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల పుస్తకాలు మనకు జ్ఞానాన్ని అందించడంతో పాటు జీవితాన్ని సరైన దిశలో నడిపించేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కథలు, నవలలు, జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, విజ్ఞాన సంబంధిత పుస్తకాలు చదవాలని సూచించారు. తాను ఎనిమిదో తరగతి చదువుతున్న సమయంలో శివ్ ఖేరా రచించిన 'యు కెన్ విన్' పుస్తకం చదివానని, అందులోని విషయాలు తనపై ఎంతో ప్రభావం చూపాయని కలెక్టర్ తన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసం, ఇతరులకు సహాయం చేసే గుణం వంటి అంశాలను పుస్తకాల ద్వారా నేర్చుకోవచ్చన్నారు.

నవలలు, కథలు చదవడం వల్ల భాషా పరిజ్ఞానం, పదజాలం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. ముఖ్యంగా ఆంగ్ల భాషలో మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి పుస్తక పఠనం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న అంశాలకు సంబంధించిన పుస్తకాలతో పఠనాన్ని ప్రారంభించి, క్రమంగా ఈ అలవాటును కొనసాగించాలని సూచించారు. ప్రతి విద్యార్థి కనీసం మూడు నెలల్లో మూడు పుస్తకాలు చదవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రోజూ కొంత సమయం కేటాయించి చదవాలని, ఒక పుస్తకాన్ని పూర్తి చేయడానికి నెల లేదా రెండు నెలలు పట్టినా ఇబ్బంది లేదని, పఠనం మాత్రం నిరంతరం కొనసాగాలని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల సహకారంతో ప్రతి ఆదివారం జిల్లా గ్రంథాలయానికి వచ్చి కనీసం రెండు గంటల పాటు పుస్తకాలు చదవాలని సూచించారు. మెట్టుగడ్డ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో ఉన్న గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, గ్రంథాలయ పీరియడ్లలో పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా తమకు ఆసక్తి ఉన్న అంశాలపై పుస్తకాలు చదువుతూ విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలని అన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన సంపదకు నిలయాలని, ఎన్నో తరాల అనుభవాలు, ఆలోచనలు, జ్ఞానం పుస్తకాల రూపంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకున్నప్పుడే విద్యార్థులకు నిజమైన ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు ఆమె జీవిత చరిత్రను చదవాలని సూచించారు. దేశానికి తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన ఆమె జీవితం, ఆలోచనా విధానం, దేశ అభివృద్ధి పట్ల ఆమె దృక్పథం గురించి తెలుసుకోవాలని అన్నారు. ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలు చదవడం ద్వారా వారి అనుభవాలు, ఆలోచనలు, సాధించిన విజయాల నుంచి స్ఫూర్తి పొందవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్, కార్యదర్శి, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

**రాజీవ్ స్మారక భవనంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**



**చౌటుప్పల్ / అక్షిత న్యూస్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవన్ లో రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి హాజరై మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... గరీబ్ హటావో నినాదంతో దేశంలోని పేదలకు భూములు పంచి ఇల్లు కట్టించి కూడు,గూడు కల్పించిన ఘనత ఇందిరా గాంధీదేనని కొనియాడారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లు తీసుకొచ్చిన సాంకేతిక సంస్కరణలతో భారతదేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలిచిందన్నారు. భారతదేశ ప్రధానిగా ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని కొని యాడారు. ఇందిరా గాంధీ ఆశయాలకు కంకణ బద్ధులై రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆర్గనైజర్ నల్ల నరసింహ, నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు తూర్పు నూరి శ్రీకాంత్, చిన్న కొండూరు సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందగిరి భీమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎండిఎజాజ్ పాషా, కంచర్లజంగయ్య, కల్లెందయాకర్ రెడ్డి, మాదానిగోపాల్,మహమ్మద్ చాంద్ పాషా, బండిమీద వెంకటేష్,ఊదరి శ్రీనివాస్, ఆవుల రాజు, నిమ్మల ప్రభాకర్, కడెం లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం**




**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నెహ్రూ అనంతరం సుదీర్ఘకాలం ప్రధానిగా బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ఆమె చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.

కళాశాల చరిత్ర విభాగాధిపతి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. కిషన్ మాట్లాడుతూ దేశంలో అనేక కీలక సంస్కరణలకు ఇందిరాగాంధీ శ్రీకారం చుట్టారని తెలిపారు. బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం ద్వారా దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

అనంతరం విద్యార్థులతో జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జె. చిన్నబాబు, డాక్టర్ జి. సునీత, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్. రత్నమంజుల, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. లక్ష్మి నీలిమ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు గురువారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ వీరమహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని జ్యోతిరావు పూలే పార్క్‌లో ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి దేశం కోసం చేసిన పోరాటాన్ని, ధైర్యసాహసాలను, త్యాగనిరతిని స్మరించుకున్నారు. బ్రిటిష్ పాలకులను ఎదిరించి స్వాతంత్ర్య పోరాటంలో వీరోచితంగా పోరాడిన ఆమె జీవితం నేటి మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు సాగుతూ సమాజంలో ఎదురయ్యే అన్యాయాలపై పోరాడాలని, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఝాన్సీ లక్ష్మీబాయి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జనసేన పార్టీ వీరమహిళలు ప్రజాసేవలో, మహిళల సమస్యల పరిష్కారంలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ వీరమహిళలు రాగుల శిరీష, చిట్టి మణితారెడ్డి, కానుగంటి మంగ, గుండేటి లావణ్య, గుండ శకుంతల, తోడేటి భారతి పాల్గొన్నారు.

## చిన్నారుల పోషకాహారమే ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి పునాది

### నీరజ బాల్ రెడ్డి

### మల్‌రెడ్డిపల్లి అంగన్వాడీలో "తొలి ముద్ద" కార్యక్రమం ప్రారంభం..



**తాండూరు అక్షిత ప్రతినిధి:** చిన్నారులకు పౌష్టికాహారం అందించి, శారీరకంగా, మానసికంగా ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 'అంగన్వాడీకి తొలి ముద్ద' కార్యక్రమాన్ని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. పట్టణంలోని 24వ వార్డు మల్‌రెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రం నెం.1లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా చిన్నారులకు ఉప్మా, కిచిడీ తదితర పౌష్టికాహార పదార్థాలను పంపిణీ చేశారు. చిన్నారులతో కలిసి చైర్‌పర్సన్ సహపంక్తి భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. బాల్యం నుంచే సరైన పోషకాహారం అందించడం ద్వారా చిన్నారుల సంపూర్ణ ఎదుగుదలకు అవకాశం కలుగుతుందని, పేర్కొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం నిరంతరం అందించేందుకు చర్యలు తీసుకుంటామని, కేంద్రానికి అవసరమైన అదనపు సౌకర్యాల కల్పన కోసం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, చైర్‌పర్సన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్, నాయకులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో ఘనంగా ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు



**నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి:** తలకొండపల్లి మండలం, వెల్జాల్ లో భారత మాజీ ప్రధాని, దివంగత 'ఉక్కు మహిళ' ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలు వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

అనంతరం నాయకులు మాట్లాడుతూ, దేశ సమగ్రతకు, బ్యాంకుల జాతీయ కరణ, హరిత విప్లవం ,పేదరిక నిర్మూలనకు ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. లిఆమె ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు, అజీజ్, నాయకులు పి అశోక్ బాబు, చర్ల కృష్ణారెడ్డి, ఎండి ఆరిఫ్ , ఎం అశోక్, వద్దే రాజు, పులిజాల విష్ణు, చింత కాయల లక్ష్మణ్,బి. రవి కుమార్, ఏ కృష్ణయ్య గౌడ్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుష్కర పనుల్లో వేగం పెంచండి

### భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

### నిర్మాణాల నాణ్యతలో రాజీ పడొద్దు...

### బాసర ఆలయ పునర్నిర్మాణంపై కలెక్టర్ భవేశ్ మిశ్రా సమీక్ష...



**నిర్మల్,నవంబర్ 19 అక్షిత ప్రతినిధి:** బాసర గోదావరి పుష్కరాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు యంత్రాంగం ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,స్పష్టం చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆదేశించారు.గురువారం బాసర ఆలయ ఈవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పుష్కర ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమగ్రంగా పరిశీలించారు.

**గడువులోగా నాణ్యమైన పనులు**

పుష్కర పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. పనుల్లో జాప్యం జరగకుండా



నిరంతర పర్యవేక్షణ ఉండాలని, నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో సాగుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ఫొటోల రూపంలో పంపాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అనుమతులు, ప్రభుత్వపరమైన నిర్ణయాలను త్వరితగతిన పూర్తి చేసి పనులకు ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.

**ఘాట్లు, మౌలిక వసతులపై దృష్టి**

పుష్కర ఘాట్ల నిర్మాణం, భక్తులకు మౌలిక సదుపాయాల కల్పన, భూసేకరణ వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. గోదావరి నది ప్రస్తుత నీటిమట్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**బాసర ఆలయ పునర్నిర్మాణానికి ప్రాధాన్యం**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ఆలయ పనులను వేగంగా పూర్తి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పుష్కరాల సందర్భంగా వచ్చే ప్రముఖుల వసతి భవన నిర్మాణాలను కూడా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు.

**భూముల పరిశీలన.. డంపింగ్ యార్డుకు స్థల ఎంపిక**

బాసర సమగ్ర అభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వివిధ నిర్మాణాలకు అనువైన ప్రభుత్వ భూములను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణ పరిసరాల్లో డంపింగ్ యార్డు ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించి, వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇరిగేషన్ ఈఈ అనిల్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచి వెంకటేష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

# పెద్దకొత్తపల్లిలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వి. సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వి. సత్యం మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో ఇందిరాగాంధీకి ప్రత్యేక స్థానం ఉందని, పేదలు, బడుగు బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ఆమె అనేక కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయీకరణ వంటి కీలక నిర్ణయాలతో దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలోనూ దేశ ప్రయోజనాల కోసం ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్న నాయకురాలిగా ఇందిరాగాంధీ నిలిచారని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరాగాంధీ పేరుతో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి భవనాలు, ఇందిరమ్మ బతుకమ్మ చీరలు, ఇందిరమ్మ కుటుంబ బీమా వంటి పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా, ధైర్యం కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్త యాపట్ల సర్పంచ్ అవుల యాదగిరి, కొత్తపేట సర్పంచ్ మానస రాకేష్, ఎండీ గౌసుద్దీన్, నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగపురి విష్ణు, మండల కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బ్యాగరి మల్లేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాడాల నాగబాబు, మాజీ సింగల్ విండో చైర్మన్ గోపాల్ రావు, మాజీ ఎంపీటీసీలు డి. రవికుమార్, బద్య నాయక్, మాజీ సర్పంచ్ లు నిరంజన్, దాసరి గట్టయ్య, ఉప సర్పంచ్ శంకర్, మాజీ ఉప సర్పంచ్ గోరెంట్ల మల్లేష్, మండల కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు ఎం. శంకర్, లింగస్వామి, ఓర్సు చిన్న సుల్తాన్, పిల్లి బాలకిష్టయ్య తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

## ఉక్కు మహిళ ఇందిరా గాంధీ

# జయంతి సందర్భంగా ఘన నివాళులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని శిల్పారామం ఎదురుగా ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి స్మారక కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి మియాపూర్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని ఇందిరా గాంధీ కి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజాసంక్షేమం పట్ల అచంచలమైన నిబద్ధతతో భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహానేత ఇందిరా గాంధీ ని కొనియాడారు. ఆమె ధైర్యసాహసాలు, దూరదృష్టితో కూడిన నాయకత్వం, దేశం పట్ల అంకితభావం, ప్రజాసేవ పట్ల నిబద్ధత నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

భారత ప్రధానమంత్రిగా ఆమె అందించిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. 1971లో బంగ్లాదేశ్ విమోచన సమయంలో ఆమె ప్రదర్శించిన దృఢమైన నాయకత్వం, బ్యాంకుల జాతీయీకరణ, వ్యవసాయరంగ అభివృద్ధికి ప్రోత్సాహం, పేదల సంక్షేమం కోసం చేపట్టిన పలు కీలక కార్యక్రమాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు.

దేశ ప్రయోజనాలను అత్యున్నతంగా భావించి, అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. 1972లో భారతరత్న పురస్కారం అందుకున్న ఇందిరా గాంధీ భారత రాజకీయ చరిత్రలో తనదైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

మహిళా సాధికారత, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె అందించిన ప్రాధాన్యతను నాయకులు ప్రత్యేకంగా గుర్తుచేశారు. దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన తొలి మహిళా ప్రధానమంత్రిగా, ప్రపంచ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఇందిరా గాంధీ జీవితం మహిళలకు, యువతకు నేటికీ గొప్ప స్ఫూర్తిదాయకమని అన్నారు.

తెలంగాణలో పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తోందని నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె ఆశయాలను స్మరించుకుంటూ ప్రజాసేవ, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

**కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కనకమామిడి నరేందర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు నర్సింగ్ రావు, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్, భాష్పక యాదగిరి, కావూరి ప్రసాద్, కట్ల శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శివ కుమార్, రాజేష్, ప్రసాద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీహరి, శంకర్ గౌడ్, వెంకటేష్, శ్రీ జగన్, బ్రహ్మానంద రెడ్డి, స్వామి, చెన్నై సాగర్, శ్రీ సురేష్ సాగర్, సందీప్ రెడ్డి, గోపాల్ నాయక్, శ్రీ సామ్రాట్, సంతోష్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన ఏకాంత్ గౌడ్, శ్రీజ రెడ్డి, శశిరేఖ, అనిత్ గౌడ్, జయ, శాంత, నాజియా, రిజ్వాన్, రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్, సంజయ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు చంద్రమౌళి, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటన రోజున

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే : టీజేఎఫ్

### కొనసాగుతున్న టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ప్రత్యక్ష కార్యాచరణ

### ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు మా పోరాటం ఆగదు

### అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నల్లజెండాలతో ప్రదర్శన



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రత్యక్ష పోరాటం కొనసాగిస్తున్న టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఇవాళ (గురువారం) వినూత్న తరహాలో నిరసన తెలిపింది. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ జిల్లా కార్యదర్శి చిర్రా రవి నేతృత్వంలో నల్ల చొక్కాలు ధరించి నల్ల జెండాలు చేత పట్టిన జర్నలిస్టులు.వీ వాంట్ హౌస్ సైట్స్ అంటూ నినదించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి జర్నలిస్టు ఇండ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు తమ మొర వినిపించారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.

ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చొరవ చూపించాలని ఇప్పటికే మంజూరై ఉన్న 23 ఎకరాల భూమిని సొసైటీకి బదిలాయించడం ద్వారా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు స్థలం పంపిణీ చేయాలని టీజేఎఫ్ డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని పంపిణీ చేయాలని మూడేళ్లుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని మంత్రుల ఇండ్ల చుట్టూ తిరిగి విసిగిపోయిన తర్వాతే ప్రత్యక్ష పోరాటాలకు పూనుకున్నామని టీజేఎఫ్ నాయకులు తెలిపారు. ఇకపై వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ మొదలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదుపరి ఖమ్మం పర్యటనలోనే ఇళ్ల స్థలాల పంపిణీకి శ్రీకారం చుట్టాలని టీజేఎఫ్ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఉత్సాహంగా మ్యూజికల్ చైర్స్ పోటీలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం ఖమ్మంలో మ్యూజికల్ చైర్స్ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు వినోద కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం ఉత్సాహం కలుగుతాయని ఇలాంటి పోటీలు స్నేహభావం ఐక్యత క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ పోటీల్లో మాజీ మేయర్ పునుకొల్లు నీరజ మాజీ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర్ షేక్ నాగండ్ల మాధవి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చంద్రిక చెల్లా ప్రతిభా రెడ్డి వొయ్యూరి ఝాన్సీ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి. పద్మజ, గ్రేడ్-× లైబ్రేరియన్ సి.హెచ్. మాలసూరి, గ్రేడ్-××× లైబ్రేరియన్లు బాబు వెంకటేశ్వర్లు సీనియర్ అసిస్టెంట్ పి సంతోష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు క్రిష్ణవేణి విద్యార్థి ఎంపిక



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఏళ్ల శ్రీవిద్య జాతీయ స్థాయి స్పీడ్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్పీడ్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చిట్యాల లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీవిద్య జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ లో డిసెంబర్ 20, 21, 22 తేదీలలో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ జట్టు తరఫున ఆమె పాల్గొంటుందని ఆయన తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీవిద్యను, ఆమెకు శిక్షణ ఇచ్చిన పి ఈ టి కల్పన ను గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ నరేందర్ రెడ్డి తో పాటు ప్రిన్సిపాల్ బి సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జెవిఎన్ఎస్ మణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రషీద్, మురళి, అలీమోద్దీన్, సత్తయ్య, ఉమారాణి, పూనందాస్, వినోద, ఆసియా, లావణ్య, మహాలక్ష్మి, శ్రావణి, విజయలక్ష్మి, మమత, చైతన్య ,మానస, శైలజ తదితరులు అభినందించారు

## చలో సిద్దిపేటకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** సిద్దిపేటజిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఉన్నందున, గురువారం చేర్యాల పట్టణ మరియు మండల పరిధిలోని ఆకునూరు, రాంపూర్, కాశ గుడిసెలు, కడవేరుగు, శభాష్ గూడెం, చిట్యాల తదితర గ్రామాల నుండి చలో సిద్దిపేట భారీ బహిరంగ సభకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలో భారీగా సిద్దిపేటకు తరలిన వారిలో చేర్యాల మండల, పట్టణ, జిల్లా నాయకులు, ఏఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా సంఘాల వివోలు, సిఏలు, మహిళా సభ్యులు తదితరులు ఉన్నారు.

## లోకేశ్వరంలో హిందూ వాహిని నూతన కమిటీ ఏర్పాటు!

### మండల సంయోజక్‌గా లక్ష్మణ్..
### సహ సంయోజక్‌గా నరేష్ నియామకం



**లోకేశ్వరం,నవంబర్ 19, అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో హిందూ వాహిని నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గురువారం నిర్వహించిన సమావేశంలో మండల సంయోజక్‌గా లక్ష్మణ్,సహ సంయోజక్‌గా నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు సంఘం బలోపేతానికి, హిందూ వాహిని కార్యకలాపాల విస్తరణకు, కార్యకర్తల ఐక్యతకు కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. కమిటీ ఏర్పాటుకు సహకరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లోకేశ్వరం మండల కేంద్రంలోని కార్యకర్తలందరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు...

## ఇళ్ళ పట్టాలు పొందిన వారు తహసిల్దార్ కార్యాలయంలో జిరాక్స్‌లు సమర్పించాలి



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** భూపాలపల్లి పట్టణం లో 76 జీవో ద్వారా ఇళ్ల పట్టాలు పొందిన ప్రజలు వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కాగితాల జిరాక్స్ కాపీని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని భూపాలపల్లి తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య తెలిపారు..

2022 సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన 76 జి.ఓ ద్వారా ములుగు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూపాలపల్లి పట్టణానికి చెందిన లబ్ధిదారులు ,ఆ ఇళ్ల పట్టాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ కాగితాల జిరాక్స్ కాపీని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలన్నారు...మొత్తం 1300 రిజిస్ట్రేషన్లకు సంబంధించి 280 మంది మాత్రమే తహసిల్దార్ కార్యాలయంలో జిరాక్స్ పత్రాలు సమర్పించారని, మిగతావారు కూడా తమ రిషి కి సంబంధించిన జిరాక్స్ కాపీలను అందించాలని తహసిల్దార్ కోరారు..

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, గురువారం మండలంలోని ఆకునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువ లేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మురవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్ మరియు చేర్యాల మండల మార్కెట్ డైరెక్టర్ జంబుల వెంకటరెడ్డి, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనుముల రాజశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు ఎండీ హైమత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలగల రఘువీర్ తాటికొండ రాములు, రణం శ్రీకాంత్,ఆకునూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉడత బాలరాజు, సుర సంపత్, మాజీ ఎంపీటీసీ పల్లె కనకయ్య, జంగిటి వేణు, ప్రశాంత్, రవీందర్, పాల సాయిలు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ జయంతి సందర్భంగా
# వృద్ధులకు చేయూత

### నవోదయ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ.. 7వ వార్డు కౌన్సిలర్ కొప్పనూరి ప్రవీణ్ సేవా కార్యక్రమం

### వృద్ధులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని 7వ వార్డు అయ్యప్ప కాలనీలో ఉన్న నవోదయ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. 7వ వార్డు కౌన్సిలర్ కొప్పనూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పేదలకు, నిరుపేదలకు, వృద్ధులకు సేవ చేయడం సంతోషకరమన్నారు. వృద్ధాశ్రమాల్లో నివసిస్తున్న వృద్ధులకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, వారి అవసరాలను గుర్తించి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవ అనే భావనతో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, వృద్ధులను గౌరవించడం, ఆదరించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కౌన్సిలర్ సి. పెంటయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ జాంగారి రవి, వివిధ గ్రామాల సర్పంచులు బాబు నాయక్, బుద్ధ నరసింహ, మల్లేష్, పుల్లారెడ్డి, బాలు నాయక్, జంగయ్య, వెంకటేష్, రామకృష్ణ, మహేందర్, రవితేజ, అనిల్, కరుణాకర్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు..

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు..

### విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ



**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నపేట పట్టణంలోని సుభాష్ సెంటర్‌లో ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం హరిజన వాడ యూపీఎస్ హైస్కూల్‌లో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను, ఆమె నాయకత్వం, ధైర్యసాహసాలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పున్న జగన్మోహన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, కొత్తపల్లి అబ్రహం కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు సాల్వేర్ అశోక్, బొడ్డు సాలయ్య, వనం చంద్రశేఖర్, మొహమ్మద్ నాసర్, గుత్తా నర్సిరెడ్డి, కోట సుధాకర్, రామిని రమేష్, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, రాపోల్ రాజశేఖర్, నూతి పరుశురాం గౌడ్, బొడ్డు శంకరయ్య, మొహమ్మద్ మన్సూర్ అలీ, మహమ్మద్ రిజ్వాన్, గట్టు యాదయ్య, కక్కిరేణి రవీందర్, మొహమ్మద్ అజార్, గంగాపురం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

### దేశ అభివృద్ధికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం..

### మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజా బాల్ రెడ్డి..



**తాండూరు అక్షిత ప్రతినిధి:** భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను తాండూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాతుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో ఇందిరా గాంధీకి ప్రత్యేక స్థానం ఉందని, దేశ ప్రధానిగా ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని, కొనియాడారు. దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయా ల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని, తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి మరువలేని దని, పేర్కొన్నారు.

దేశ రాజకీయాల్లో మహిళా నాయకత్వానికి ఇందిరా గాంధీ ఒక గొప్ప ఆదర్శంగా నిలిచా రని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, దేశాన్ని సమర్థ వంతంగా నడిపించిన ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, తెలిపారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, చైర్ పర్సన్ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆమె ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని, అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మాజీ పట్టణ అధ్యక్షులు హబీబ్ లల, ఉర్దూగర్ చైర్మన్ జలాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగదలి రవి కుమార్, ప్రభాకర్ గౌడ్, నగేష్ కౌర్, కౌన్సిలర్ లు బంటు వేణు గోపాల్, అల్లాపూర్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అడ్వకేట్ జిలాని, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని ఇందిరా గాంధీకి ఘన నివాళు లర్పించారు.